https://trinetnews.com/

# ట్రై నెట్ న్యూస్

నిజం • బాధ్యత • నిబద్ధత

తెలుగు దిన పత్రిక

తాజా తెలుగు వార్తలు

ప్రతి 3 గంటలకు

98497 67747 | 9494184136

1 P M to 4 P M

సంపుటి: 01 / సంచిక:19 / పేజీలు :04 / వేల:2/రూ / ఎడిటర్: వెంకటేశ్వర్లు రాపోలు / శుక్రవారం , సెప్టెంబర్ 04,2026

## సిక్కింలో 40 ప్రమాదకర గ్లేసియల్ లేక్స్..

# అత్యధిక రిస్క్‌లో 16 సరస్సులు

గ్యాంగ్‌టక్: సెప్టెంబర్ 3 ట్రై నెట్ న్యూస్/



తూర్పు హిమాలయ రాష్ట్రమైన సిక్కింలో సుమారు 40 మంచు సరస్సులు ప్రమాదకర స్థితిలో ఉన్నట్లు తెలిసింది. వీటిల్లో 16 మంచు సరస్సులు అత్యధిక రిస్క్‌లో ఉన్నట్లు ఓ డేటా ద్వారా తెలిసింది. ఆ సరస్సులు ఏ క్షణమైనా పేలే అవకాశాలు ఉన్నాయని, దీంతో దిగువ ప్రాంతాలకు సమస్యలు ఉత్పన్నం అయ్యే అవకాశాలు ఉన్నాయి. ఆగస్టు 26వ తేదీన నేపాల్‌లో మంచు కొండ విరిగిపడడంతో.. భారీ జలవిలయం సంభవించిన విషయం తెలిసిందే. నేపాల్ వరదల్లో 1250 మందికిపైగా మృతిచెందగా, మరో 4 వేలకు పైగా మిస్సయ్యారు. హిమాలయ ప్రాంతాల్లో కొత్త సరస్సులు ఏర్పడుతున్నాయని, ప్రస్తుతం ఉన్న వాటి వైశ్యాలం పెరుగుతోందని ఓ రిపోర్టు ద్వారా తెలిసింది. మంచు కొండలు కరిగిపోవడం వల్ల గ్లేసియల్ సరస్సులు ఏర్పడుతాయని, ఆ సరస్సులో ఉన్న నీరంతా సమీపంలో గుమ్మికూడుతుందని, అయితే ఇలాంటి సరస్సులు ఒక్కసారి పేలినప్పుడు.. భూకంపం లాంటి పరిస్థితి ఏర్పడుతుందని, దీని వల్ల ఆకస్మిక వరదలు సంభవించే అకాశాలు ఉన్నాయని రిపోర్టులోచెప్పారు. 2023 అక్టోబర్‌లో సిక్కింలో సంభవించిన గ్లేసియల్ బస్ట్ వల్ల.. సుమారు 60 మంది మృతిచెందారు. మంగన్, గ్యాంగ్‌టక్, పాక్యాంగ్, నామ్‌చి జిల్లాల్లో విస్తృత స్థాయిలో నష్టం జరిగింది. గ్లేసియల్ లేక్స్‌లో జరుగుతున్న మార్పులను రిమోట్ సెన్సింగ్, శాటిలైట్ ఇమేజ్‌ల ద్వారా పరిశీలిస్తున్నట్లు ప్రిన్సిపల్ కార్యదర్శి సందీప్ తంబే తెలిపారు. 40 ప్రమాదకర సరస్సుల్లో 16 సరస్సులు కేటగిరీ ఏ(హై రిస్క్) లో ఉన్నాయి. కేటగిరీ బీలో 2, కేటగిరీ సీలో 9, మిగితా 13 సరస్సులో మరో కేటగిరీలో ఉన్నాయి.



## 14లోపు సాగర్ నీళ్లివ్వకపోతే.. మహా పాదయాత్ర.. ప్రభుత్వానికి కేటీఆర్

# అల్టిమేటం

హైదరాబాద్, సెప్టెంబర్ 3 ట్రై నెట్ న్యూస్/ :

'సెప్టెంబర్ 14 వినాయక చవితిలోపు సాగర్ ప్రాంత రైతులకు నీళ్లు ఇచ్చే షెడ్యూల్ విడుదల చేయాలి. లేకపోతే వేలాది మంది రైతులతో కోదాడ నుంచి హాలియా వరకు పాదయాత్ర చేస్తా' అంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ప్రభుత్వానికి అల్టిమేటం జారీచేశారు. సాగర్ ఎడమ కాల్వ కింద మిర్యాలగూడ నుంచి మధిర వరకు రైతుల పంటలు ఎండిపోతున్నాయని, ఆ ప్రాంత రైతులందరికీ సాగర్ నీళ్లు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. కాంగ్రెస్ వెయ్యి రోజుల విఫల పాలనపై మిర్యాలగూడలో నిర్వహించిన 'రైతు మహాధర్నా' కార్యక్రమానికి కేటీఆర్ హాజరై మాట్లాడారు. కేసీఆర్ పదేండ్ల పాలన చూశారు..

02

### 9 రోజులు 'హరేకృష్ణ మంత్రం' జపించిన వరద బాధితుడు..

### కృష్ణాష్టమి రోజు గుర్తింపు

సెప్టెంబర్ 3 ట్రై నెట్ న్యూస్/



నేపాల్ వరద ప్రాంతాల్లో సహాయక చర్యలు కొనసాగుతున్న సంగతి తెలిసిందే. ఈ వరదల నుంచి తొమ్మిదో రోజైన శుక్రవారం కూడా ఇద్దరు బతికి బయటపడ్డ సంగతి తెలిసిందే. నేపాల్‌లోని త్రిశూలి 3ఏ ప్రాజెక్ట్ టన్నెల్ నుంచి ఇద్దరిని సహాయక బృందాలు కాపాడాయి. తొమ్మిది రోజులుగా వీరు మృత్యువుతో పోరాడి గెలిచారు. సహాయం కోసం ఎదురుచూసిన వారి ఆశలు ఫలించాయి. అలా బయటపడ్డ ఇద్దరిలో సంజయ్ సాహ్ ఒకరు. ఈ 9 రోజులు తాను 'హరేకృష్ణ మహామంత్రం' జపించినట్లు ఆయన వెల్లడించారు.

### దమ్ముంటే హరీశ్ రావు భార్య నాపై పోటీ చేయాలి: కవిత

తనపై ఎవరు పోటీ చేసినా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నానన్న కవిత

తాను సీఎం కావాలని కోరుకుంటున్నానని వెల్లడి

బీజేపీతో హరీశ్ రహస్య ఒప్పందాలు చేసుకుంటున్నారని ఆరోపణ



02

# ఇది చారిత్రక విజయం..

### జీఎస్ఎల్‌వీ-ఎఫ్17 ప్రయోగం సక్సెస్‌పై ఇస్రో ఛైర్మన్ హర్షం

ఈఓఎస్-05 ప్రయోగం భారత్ అంతరిక్ష కార్యక్రమంలో చారిత్రక విజయమని భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) ఛైర్మన్ డాక్టర్ వి. నారాయణన్ అన్నారు. శ్రీహరికోట నుంచి ప్రయోగించిన జీఎస్ఎల్‌వీ-ఎఫ్17 వాహకనౌక 2,367 కిలోల బరువున్న అత్యాధునిక భూ పరిశీలన ఉపగ్రహం ఈఓఎస్-05ను నిర్దేశిత సబ్-జియోసింక్రోనస్ ట్రాన్స్‌ఫర్ ఆర్బిట్‌లోకి అత్యంత కచ్చితత్వంతో ప్రవేశపెట్టిందని తెలిపారు. రాకెట్‌లోని అన్ని వ్యవస్థలు అద్భుతంగా పనిచేస్తున్నాయని పేర్కొన్నారు.

సెప్టెంబర్ 3 ట్రై నెట్ న్యూస్/

**107వ ప్రయోగం.. జీఎస్ఎల్‌వీకి 19వ మిషన్**



శ్రీహరికోట నుంచి జరిగిన ప్రయోగాల్లో ఇది 107వ మిషన్ కాగా.. జీఎస్ఎల్‌వీ వాహకనౌకకు 19వ ప్రయోగమని నారాయణన్ తెలిపారు. జీఎస్ఎల్‌వీ తొలి ప్రయో గమైన డీ1లో 1,536 కిలోల బరువున్న ఉపగ్రహాన్ని మాత్రమే మోసుకెళ్లగా.. నిర్మాణ రూపకల్పన, ప్రొపల్షన్ వ్యవస్థల్లో చేసిన నిరంతర అభివృద్ధితో రాకెట్ సామర్థ్యం గణనీయంగా పెరిగిందన్నారు. తాజాగా 2,367 కిలోల బరువున్న ఉపగ్రహాన్ని కక్ష్యలోకి ప్రవేశపెట్టడం జీఎస్ఎల్‌వీ సామర్థ్యానికి నిదర్శనమని చెప్పారు. ఈఓఎస్-05 అందుబాటులోకి వచ్చిన తర్వాత జియోసింక్రోనస్ కక్ష్యలో భారత్‌కు తొలి అంకిత భూ చిత్రీకరణ ఉపగ్రహంగా నిలవనుందని ఇస్రో ఛైర్మన్ తెలిపారు. జీఎస్ఎల్‌వీ-ఎఫ్17 విజయానికి ఇస్రో శాస్త్రవేత్తలు, పరిశ్రమ భాగస్వాములు, విద్యా సంస్థల సమష్టి కృషి కారణమని నారాయణన్ పేర్కొన్నారు. ఇస్రోలోని వివిధ విభాగాల మధ్య సమన్వయం, సంస్థ అనుసరిస్తున్న ఓపెన్ వర్క్ కల్చర్, కఠినమైన సమీక్షా విధానాలు ఈ విజయానికి దోహదపడ్డాయని చెప్పారు. ఈ మిషన్ కోసం పనిచేసిన మాజీ ఇస్రో అధిపతులు, శాస్త్రవేత్తలు, ఇంజినీర్లు, వారి కుటుంబ సభ్యులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. "ఇది దేశ అంతరిక్ష కార్యక్రమంలో గొప్ప విజయం" అని నారాయణన్ అన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఇస్రో మరో ఆరు ప్రయోగాలను చేపట్టాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు నారాయణన్ వెల్లడించారు. వీటిలో ఈ ఏడాది చేపట్టనున్న మానవ రహిత గగన్‌యాన్ మిషన్ కూడా ఉందని తెలిపారు.

# నిరీక్షణ ముగిసింది..

### త్వరలో కీలక నిర్ణయాన్ని ప్రకటిస్తా..!

### ఉత్కంఠను రేకెత్తిస్తున్న కొండా సురేఖ పోస్ట్




మంత్రి వర్గం నుంచి బర్తరఫ్ అయిన ఎమ్మెల్యే కొండా సురేఖ ఎట్టకేలకు మౌనం వీడారు. నిరీక్షణ ముగిసింది.. త్వరలో కీలక నిర్ణయాన్ని ప్రకటిస్తాఅని సోషల్ మీడియా వేదికగా కీలక ప్రకటన ప్రకటన చేశారు. సురేఖ ఏం ప్రకటన చేస్తుందేమోనని రాజకీయ వర్గాల్లో ఆసక్తి నెలకొంది. కాగా, సీఎం రేవంత్ రెడ్డికి దమ్ముంటే నా తల్లిపై పోటీగా నిలబడాలి అని మాజీ మంత్రి కొండా సురేఖ కూతురు కొండా సుకొండా సుస్మితత సవాల్ విసిరారు. మంత్రివర్గం నుంచి కొండా సురేఖ బర్తరఫ్ అనంతరం సుస్మిత ఘాటుగా స్పందించారు. నా వ్యక్తిగత మాటలకు నా తల్లిపై చర్యలు తీసుకోవడం సరికాదన్నారు. రేవంత్ రెడ్డి కుటుంబం అవినీతి గురించి మాట్లాడాను. అది పార్టీని విమర్శించినట్టు కాదని స్పష్టం చేశారు. నా తల్లిని ఇలా చూసి బాధ కలిగింది. ఈ అంశంలో రేవంత్ రెడ్డిని నేను శపిస్తున్నాను అని శాపనార్థాలు పెట్టింది. మరోవైపు సురేఖ భర్త మీసాలు మెలివేయడంతో కొండా ఫ్యామిలీ ప్లాన్ బీ ఏమయి ఉంటుందోననే రాష్ట్ర రాజకీయాల్లో ఆసక్తిని రేకిత్తిస్తోంది.

# రేవంత్ రెడ్డికి దమ్ముంటే నా తల్లిపై పోటీగా నిలబడాలి..

# కొండా సుస్మిత సవాల్

సెప్టెంబర్ 3 ట్రై నెట్ న్యూస్/



సీఎం రేవంత్ రెడ్డికి దమ్ముంటే నా తల్లిపై పోటీగా నిలబడాలి అని మాజీ మంత్రి కొండా సురేఖ కూతురు కొండా సుకొండా సుస్మితత సవాల్ విసిరారు. మంత్రివర్గం నుంచి కొండా సురేఖ బర్తరఫ్ అనంతరం సుస్మిత ఘాటుగా స్పందించారు. నా వ్యక్తిగత మాటలకు నా తల్లిపై చర్యలు తీసుకోవడం సరికాదన్నారు. రేవంత్ రెడ్డి కుటుంబం అవినీతి గురించి మాట్లాడాను. అది పార్టీని విమర్శించినట్టు కాదని స్పష్టం చేశారు. నా తల్లిని ఇలా చూసి బాధ కలిగింది. ఈ అంశంలో రేవంత్ రెడ్డిని నేను శపిస్తున్నాను అని శాపనార్థాలు పెట్టింది.కాగా, మంత్రివర్గం నుంచి బర్తరఫ్ అవ్వడానికి ముందు ఢిల్లీలో, బర్తరఫ్ అనంతరం హైదరాబాద్‌లో మీడియా సమావేశంలో కొండా సురేఖ రేవంత్ సర్కార్, కాంగ్రెస్ అధిష్ఠానంపైనా కీలక వ్యాఖ్యలు చేశారు. ముగ్గురు మహిళలకు అవకాశం కల్పించడాన్ని కొండా సురేఖ స్వాగతించారు. 'నా ఒక్కదాన్ని తప్పించి బదనాం కాకుండా ఉండేందుకు ముగ్గురు మహిళలకు అవకాశం కల్పించాం' అని చెప్పుకోవటానికే ఇదంతా చేశారని పేర్కొన్నారు. తన బిడ్డ చేసిన వ్యాఖ్యలకు తల్లిగా తనను దండించటం ఏంది? అంటూ అనేక ప్రశ్నలు సంధించారు. తప్పులను ఎత్తిచూపారు. రేవంత్ నాయకత్వంలోని ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరిని ఎండగట్టారు. కాంగ్రెస్ పార్టీ కొందరి చేతుల్లో కీలుబొమ్మగా మారిందని ఆవేదన వ్యక్తంచేశారు. పార్టీ వైఖరిపై పలు ప్రశ్నలను లేవనెత్తారు



### రాజమండ్రిలో సగం కాలుష్యానికి కారణం ఇదే: పవన్ కల్యాణ్

ట్రై నెట్ న్యూస్

- పుష్కర కాలంగా పన్నులు ఎగవేస్తున్న ఆంధ్ర పేపర్ మిల్లు
- రాజమండ్రి కాలుష్యంలో సగం ఆ పరిశ్రమ వల్లేనన్న పవన్
- పద్ధతి మార్చుకోకుంటే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక

కోర్టు కేసులను వేగవంతం చేయాలని న్యాయవాదులకు ఆదేశాలు

- స్వచ్ఛ గోదావరి లక్ష్యంగా ముందు కెళతామన్న ప్రభుత్వం

02

## ఇందిరాగాంధీ పార్టీ పెట్టినప్పటి నుంచీ ఉన్నా..

# కానీ ఒక్కపోటుతో కూల్చేశారు..

# చిన్నారెడ్డి ఆవేదన



హైదరాబాద్, సెప్టెంబర్ 3 ట్రై నెట్ న్యూస్/ గోపాల్‌పేట:

ఇందిరాగాంధీ పార్టీ పెట్టినప్పటి నుంచీ తాను కాంగ్రెస్‌లో ఉన్నానని, ఎంతో కష్టపడి ఈ స్థాయికి వచ్చిన తనను ఒక్క పోటుతో కూల్చేశారని ప్రణాళికా సంఘం మాజీ ఉపాధ్యక్షుడు జిల్లెల చిన్నారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. తనను ప్రణాళికాసంఘం ఉపాధ్యక్ష పదవి నుంచి తొలగించిన నేపథ్యంలో చిన్నారెడ్డి స్పందించారు గురువారం వనపర్తి జిల్లా గోపాల్‌పేట మండలంలోని సొంతూరు జయన్న తిరుమలాపురంలోని వ్యవసాయ క్షేత్రంలో మీడియాతో మాట్లాడారు. పదవి ఉన్నా, లేకున్నా తన గౌరవం తనకు ఉంటుందని చెప్పారు. తాజా పరిణామాలపై తాను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కలువలేదని, కలిసేందుకు కూడా ప్రయత్నించలేదని తెలిపారు.కొండా సురేఖ ఢిల్లీ వెళ్లినా ప్రయోజనం దక్కలేదని, తన పరిస్థితి కూడా అంతేనని, అందుకే వెళ్లలేదని వ్యాఖ్యానించారు. తనకు ప్రణాళికాసంఘం ఉపాధ్యక్ష పదవి ఇచ్చిన ఉత్తర్వుల్లోనే కాల పరిమితిని పేర్కొనలేదని, తదుపరి ఉత్తర్వులు వచ్చేంత వరకు అని మాత్రమే పేర్కొన్నారని వెల్లడించారు.

మొదటిపేజీ తరువాయి

## దమ్ముంటే హరీశ్ రావు భార్య నాపై పోటీ చేయాలి: కవిత

తెలంగాణలో రాజకీయ ప్రత్యర్థుల మధ్య సవాళ్లు, ప్రతిసవాళ్లు తీవ్ర స్థాయికి చేరాయి. నూతనంగా తెలంగాణ రక్షణ సేన పార్టీని స్థాపించిన కల్వకుంట్ల కవిత... బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు లక్ష్యంగా సంచలన వ్యాఖ్యలు చేశారు. రాబోయే ఎన్నికల్లో ధైర్యముంటే హరీశ్‌రావు తన భార్యను తనపై పోటీకి దింపాలని బహిరంగ సవాల్ విసిరారు. తనపై ఎవరు పోటీ చేసినా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉన్నానని ప్రకటించిన కవిత... హరీశ్‌రావు నేరుగా బరిలోకి రాకుండా తెరవెనుక రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు. అవసరమని భావిస్తే రాజకీయాలను పక్కనపెట్టి ఆయన తన భార్యను బరిలోకి దించవచ్చని, ఆమె తనపై పోటీ చేసినా స్వాగతిస్తానని స్పష్టం చేశారు. గతంలో సిద్దిపేట నుంచి హరీశ్‌రావుపై పోటీ చేస్తానని చెప్పిన మాటను గుర్తు చేసిన కవిత... వచ్చే ఎన్నికల్లో తాను సిద్దిపేట లేదా బోధన్ నియోజకవర్గాల నుంచి పోటీ చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నట్లు సంకేతాలిచ్చారు. ఇదే సమయంలో ముఖ్యమంత్రి పదవిపై తన ఆకాంక్షను కవిత బహిరంగంగా వెల్లడించారు. తాను సీఎం కావాలని అనుకుంటున్నానని, ఆ పదవికి హుందాతనం, గౌరవం చాలా ముఖ్యమని వ్యాఖ్యానించారు. హరీశ్‌రావు బీజేపీతో రహస్య ఒప్పందాలు చేసుకుంటున్నారని ఆరోపించారు.

మొదటిపేజీ తరువాయి

## రాజమండ్రిలో సగం కాలుష్యానికి కారణం ఇదే: పవన్ కల్యాణ్

రాజమండ్రిలోని ఆంధ్ర పేపర్ లిమిటెడ్ (ఏపీఎల్) తీరుపై రాష్ట్ర పర్యావరణ, అటవీ శాఖ మంత్రి, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పుష్కర కాలంగా పన్నులు ఎగవేస్తూ, మరోవైపు గోదావరి నదిని తీవ్రంగా కలుషితం చేస్తూ బాధ్యతారహితంగా వ్యవహరిస్తోందని ఆయన విరుచుకుపడ్డారు. రాజమండ్రిలో సగం కాలుష్యానికి ఈ కంపెనీయే కారణమని ఆరోపించారు. పద్ధతి మార్చుకోకపోతే పరిశ్రమ కార్యకలాపాలను నిలిపివేయడం దగ్గర నుంచి లైసెన్సు రద్దు వరకు ఎలాంటి కఠిన చర్యలకైనా వెనుకాడబోమని స్పష్టం చేశారు. ఈ మేరకు కంపెనీకి షోకాజ్ నోటీసులు జారీ చేసి, తక్షణమే చర్యలు చేపట్టాలని కాలుష్య నియంత్రణ మండలి (పీసీబీ) అధికారులను ఆదేశించారు.

### పుష్కర కాలంగా పన్ను ఎగవేత

2016 నుంచి కాటేరు గ్రామ పంచాయతీకి గానీ, రాజమండ్రి నగరపాలక సంస్థకు గానీ ఆంధ్ర పేపర్ మిల్లు ఒక్క రూపాయి కూడా పన్ను చెల్లించలేదని పవన్ కల్యాణ్ ఆరోపించారు. స్థానిక సంస్థలకు సుమారు రూ. 21.34 కోట్ల మేర పన్నులు బకాయిపడిందని ఆయన తెలిపారు. పన్ను చెల్లించాలని అధికారులు నోటీసులు జారీ చేసిన ప్రతిసారీ, యాజమాన్యం కోర్టులను ఆశ్రయించి జాప్యం చేస్తోందని, బాధ్యత నుంచి తప్పించుకుంటోందని మండిపడ్డారు. ప్రభుత్వంతో సంబంధం లేకుండా సొంతంగా పన్ను మినహాయింపు ఇచ్చుకున్నారా? అని ఆయన నిలదీశారు.

### గోదావరిని కమ్మేస్తున్న కాలుష్యం

అధికారిక గణాంకాల ప్రకారమే రాజమండ్రి నగరంలోని మొత్తం కాలుష్యంలో సగం ఆంధ్ర పేపర్ మిల్లు నుంచే వస్తోందని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. నగరం మొత్తం మీద రోజుకు 70 మిలియన్ లీటర్ల ద్రవ వ్యర్థాలు ఉత్పత్తి అయితే, ఒక్క ఆంధ్ర పేపర్ మిల్లు నుంచే 35 మిలియన్ లీటర్ల వ్యర్థాలు వెలువడుతున్నాయని వివరించారు. ఈ వ్యర్థ జలాల్లో ప్రమాదకర రసాయనాలు నిర్దేశిత పరిమితికి మించి ఉన్నాయని పరీక్షల్లో తేలిందన్నారు. లాగూన్ల వద్ద సేకరించిన నీటి నమూనాల్లో బయోకెమికల్ ఆక్సిజన్ డిమాండ్ (బీఓడీ) లీటరుకు 36 మిల్లీగ్రాములుగా ఉందని, ఇది ప్రమాణాల కన్నా 20 శాతం అధికమని తెలిపారు. అదేవిధంగా ఫాస్ఫేట్ 6 శాతం, సల్ఫైడ్‌లు కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి ప్రమాణాల కన్నా ఏకంగా 70 శాతం అధికంగా ఉన్నాయని ఆయన వెల్లడించారు.

### పర్యావరణం, ప్రజారోగ్యంపై తీవ్ర ప్రభావం

పరిశ్రమ విడుదల చేస్తున్న కాలుష్యం వల్ల గోదావరి నీటిలో ఆక్సిజన్ స్థాయిలు తగ్గి జలచరాల మనుగడకు ముప్పు వాటిల్లుతోందని, నది సహజ పర్యావరణ వ్యవస్థ దెబ్బతింటోందని పవన్ ఆవేదన వ్యక్తం చేశారు. దుర్వాసన, నీటి నాణ్యత క్షీణతతో ప్రజారోగ్యానికి హాని కలుగుతోందని, భవిష్యత్ తరాల మనుగడ ప్రశ్నార్థకంగా మారుతోందని అన్నారు. గతంలో తాను క్షేత్రస్థాయిలో పర్యటించినప్పుడు భూగర్భ జలాలు కలుషితం కాకుండా చర్యలు తీసుకోవాలని సూచించినా, యాజమాన్యం పట్టించుకోలేదని గుర్తుచేశారు.

### ఇక ఉపేక్షించేది లేదు..

నిబంధనలు ఉల్లంఘిస్తున్నందున పరిశ్రమ కార్యకలాపాలను నిలిపివేయడం, జరిమానాలు విధించడం, కంపెనీని సీజ్ చేయడం, లైసెన్సును రద్దు చేయడం వంటి కఠిన చర్యలు తీసుకునే అధికారం ప్రభుత్వానికి ఉందని పవన్ కల్యాణ్ హెచ్చరించారు. అయితే, పరిశ్రమలను ఇబ్బంది పెట్టకూడదనే ఉద్దేశంతోనే సంకీర్ణ ప్రభుత్వం ముందుగా షోకాజ్ నోటీసులు జారీ చేసి, తప్పు సరిదిద్దుకునే అవకాశం ఇచ్చిందని తెలిపారు. గత మూడు నెలలుగా పీసీబీ అధికారులు సంస్థ ప్రతినిధులతో పలుమార్లు చర్చించినా స్పందన కరువైందని అన్నారు. ఈ నేపథ్యంలో తక్షణమే సమన్లు జారీ చేసి, చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఇలాంటి కేసుల విచారణను వేగవంతం చేసేలా చూడాలని అడ్వకేట్ జనరల్, అదనపు ఏజీ, ఇతర ప్రభుత్వ న్యాయవాదులకు సూచించారు. 'స్వచ్ఛ గోదావరి – పవిత్ర పుష్కరాలు' నినాదంతో గోదావరి పరిరక్షణకు ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలకు పర్యావరణవేత్తలు, పౌర సమాజం మద్దతు ఇవ్వాలని ఆయన కోరారు. ప్రజల ప్రయోజనాలు, పర్యావరణ పరిరక్షణకే తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు.

## సర్టిఫికెట్లు లేకున్నా అప్లై చేసుకోవచ్చు..

### తెలంగాణలో కొత్త పింఛన్ దరఖాస్తుదారులకు ఉపశమనం

ఆన్‌లైన్, మీసేవా కేంద్రాల్లో దరఖాస్తు చేసుకునే అవకాశం

వెరిఫికేషన్ సమయంలో మాత్రం సర్టిఫికెట్లు తప్పనిసరి

సర్టిఫికెట్ల జాప్యంతో అర్హులకు ఇబ్బందులు

దివ్యాంగులు, వితంతువులు, ఒంటరి మహిళలకు ఊరట

కొత్త పింఛన్లకు సెప్టెంబర్ 15 చివరి తేదీ



సెప్టెంబర్ 3 ట్రై నెట్ న్యూస్/

కొత్త పింఛన్ కోసం ఎదురుచూస్తున్న అర్హులకు తెలంగాణ ప్రభుత్వం ఊరట నిచ్చింది. దరఖాస్తు సమయంలో ధ్రువీకరణ పత్రాలు అందుబాటులో లేకపోయినా.. వాటి కోసం ఎదురు చూడాల్సిన అవసరం లేదని స్పష్టం చేసింది. ముందుగా కొత్త పింఛన్‌కు దరఖాస్తు చేసుకోవచ్చని రాష్ట్ర ప్రభుత్వం, సెర్ప్ వెల్లడించింది.

మొదటిపేజీ తరువాయి

### 14లోపు సాగర్ నీళ్లివ్వకపోతే.. మహా పాదయాత్ర.. ప్రభుత్వానికి కేటీఆర్

# అల్టిమేటం

మొదటిపేజీ తరువాయి

వెయ్యి పడగల విషమున్న పాము కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలనను కూడా ప్రజలు చూస్తున్నారని చెప్పారు. మిర్యాలగూడలో భాస్కర్‌రావు, జగదీశ్‌రెడ్డిలు నాగార్జున సాగర్ నీళ్ల కోసం ధర్నా చేస్తే.. రేవంత్ సర్కార్‌కు చలి జ్వరం వచ్చిందని ఎద్దేవా చేశారు. 2003లో కూడా ఇదే కరువు పరిస్థితి ఉంటే.. కేసీఆర్ కోదాడ నుంచి హాలియా వరకు పాదయాత్ర చేసి, అప్పుడున్న ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి, నీళు విడుదల చేయించడంలో పోరాటం చేసి విజయం సాధించారని కేటీఆర్ చెప్పారు. కేసీఆర్‌లాగే.. తాను కూడా అలాగే ధర్నా చేయాలని జగదీశ్‌రెడ్డి సూచించారని కేటీఆర్ పేర్కొన్నారు. ప్రభుత్వం ఎన్ని కుట్రలు చేసినా.. వేలాదిగా రైతన్నలు తరలివచ్చి మరొకసారి సత్తా చాటారని కేటీఆర్ కొనియాడారు. మిర్యాలగూడ వేదికగా ప్రభుత్వానికి చేస్తున్న హెచ్చరిక ఒక్కటే. మీకు సరిగ్గా పది రోజులు గడువు ఇస్తున్నాం. సెప్టెంబర్ 14 వినాయక చవితి పండుగలోపు నీళ్లు ఇచ్చే షెడ్యూల్ విడుదల చేయాలి. ఎన్ని నీళ్లు, ఎన్ని తడులకు ఇస్తారో ప్రకటించాలి. లేకపోతే వేలాది మంది రైతులతో కోదాడ నుంచి హాలియా వరకూ పాదయాత్ర చేస్తం. మీ ప్రభుత్వానికి బుద్ధి వచ్చే వరకూ పోరాటం చేస్తం.

### నీళ్ల కోసం ఎడమ కాల్వ రైతుల పోరుబాట

కేసీఆర్ హయాంలో తెలంగాణను దేశానికి అన్నపూర్ణగా మార్చారని, ధాన్యభాండాగారంగా చేశారని కేటీఆర్ పేర్కొన్నారు. తెలంగాణలో వరి అద్భుతంగా నల్లగొండలో ఎక్కువగా పండిందని, రైస్‌బౌల్ ఆఫ్ తెలంగాణలో రైసు మిల్లులు మిర్యాలగూడలోనే ఎక్కువగా ఉన్నాయని చెప్పారు. పదేండ్లు పచ్చని మాగాణంలా ఉన్న మిర్యాలగూడలో రైతులు నీళ్ల కోసం ధర్నాలు చేసే పరిస్థితి వచ్చిందని ఆందోళన వ్యక్తంచేశారు. 'కేసీఆర్ పాలనలో ధీమాగా బతికిన రైతులు.. కండ్ల ముందే పంటలు ఎండిపోతుంటే తల్లడిల్లారు. నీళ్లిస్తారో ఇవ్వరో తెలియని పరిస్థితుల్లో మిర్యాలగూడ, హుజూర్‌నగర్, నాగార్జునసాగర్, సూర్యాపేట, కోదాడ, నల్లగొండ, నకిరేకల్ నియోజకవర్గాల్లో ఎడమ కాల్వ కింద ఉన్న రైతులందరూ నీళ్ల కోసం పోరుబాట పట్టారు. మళ్లీ కేసీఆర్ రావాలని, ఆయనే గర్జిస్తేనే.. ఈ ప్రభుత్వం దిగొస్తదని రైతు ధర్నాకు పిలుపునిచ్చారు' అని కొనియాడారు. 'నల్లగొండ, సూర్యాపేట, ఖమ్మం జిల్లాల్లోని సాగర్ ఆయకట్టు ప్రాంతాల్లో ఒక సంక్షోభం వస్తుంది. రైతుల గుండెనిండా ఆవేదన అలుముకొని ఉన్నది' అని కేటీఆర్ ఆవేదన వ్యక్తంచేశారు.

### సాగర్‌లో నీళ్లు ఉన్నా.. మంత్రుల నోట్లో శని

'సాగర్‌లో నీళ్లు ఉన్నా.. ఈ జిల్లాలను నడుపుతున్న ఇద్దరు మంత్రులు రైతుల పాలిట శనిలా దాపురించారని కేటీఆర్ విమర్శించారు. కండ్లుండీ చూడలేని కబోదులు నల్లగొండ మంత్రులని తీవ్రస్థాయిలో మండిపడ్డారు. శ్రీశైలంలో 870 అడుగులపైన నీళ్లున్నా, సాగర్‌లోనూ నీళ్లున్నా.. వారికి ఇవ్వడం చేతకావడం లేదని మండిపడ్డారు. కేసీఆర్ ప్రభుత్వంలో 875 అడుగులకు నీళ్లు రాగానే పని మొట్టమొదలు పెట్టేవారని చెప్పారు. 'శ్రీశైలం ఎడమ కాల్వపై ఉన్న జల విద్యుత్ కేంద్రం నుంచి 40–50 టీఎంసీల నీళ్లు సాగర్‌కు కిందికి నీళ్లు వదిలేవారు. కుడి కాల్వకు వదిలేకంటే ముందు మనకు నీళ్లు వచ్చేది. శ్రీశైలం గేట్లు తెరిచేలోపే.. సాగర్‌కు నీళ్లు వచ్చేది. ఎంతటి కరువు ఉన్నా.. సాగర్ కింద వానకాలం, ఎండకాలం పంటలకు నీళ్లు వచ్చేవి. ఈ సీజన్‌లో కూడా అవకాశం ఉన్నది. సాగర్‌లో ప్రస్తుతం 180 టీఎంసీల నీళ్లు ఉన్నాయి. దాన్ని విడుదల చేయడానికి సంపూర్ణ అవకాశం ఉంది. అయినా ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారు?' అని కేటీఆర్ ప్రశ్నించారు.

### గురుదక్షిణ కింద వెలిగొండకు నీళ్లు!

'ఇక్కడేమో నికర జలాలు ఉన్నా.. పంటలు ఎండిపోతున్నా నీళ్లు ఇవ్వని కాంగ్రెస్ నేతలు వరద జలాలపై ఆధారపడి ఏపీకి కట్టిన వెలిగొండ ప్రాజెక్టుకు ఏ వరద లేకపోయినా కిందికి నీళ్లు వదులుతున్నారు. దీనిపై ఇక్కడున్న సీఎం రేవంత్‌రెడ్డి ఒక్కమాట మాట్లాడడు. గురుదక్షిణ కింద గమ్మునున్నాడు' అని కేటీఆర్ విమర్శించారు. 'ఏమైనా గట్టిగా మాట్లాడితే.. చంద్రబాబు ఓటుకు నోటు కేసు గట్టిగా కదులతది. మళ్లీ రేవంత్‌రెడ్డి జైలుకుపోయే పరిస్థితి వస్తుంది. దానిని అడ్డుకోవాల్సిన ముఖ్యమంత్రే హారతులు పడుతున్నాడు. ప్రశ్నించాల్సిన మంత్రులు పట్టపగలే మొద్దునిద్ర పోతున్నారు. మిగులు జలాల మీద కట్టిన ప్రాజెక్టులకు గేట్లు ఎత్తుతున్నా సోయి లేదా?' అని ప్రశ్నించారు. అటు పోతిరెడ్డిపాటు నుంచి వెలిగొండ నుంచి నీళ్లు పోతున్నా.. మనకు ఎడమ కాల్వకు నీళ్లు రావు, మా రైతన్నలకు టైము ఇచ్చే పరిస్థితి లేదు' అని కేటీఆర్ ఆవేదన వ్యక్తంచేశారు. నీళ్ల కోసం మంత్రిని అడిగేందుకు ఒంటెద్దు నర్సింహారెడ్డితో కలిసి వెళ్లిన హుజూర్‌నగర్ రైతులను 'మీకు నీళ్లు ఎక్కడివి? మీకు నీళ్లు ఇచ్చే సమస్య ఎక్కడిది? పొండి పొండి అని తరుముతున్నారంటూ కేటీఆర్ ఆగ్రహం వ్యక్తంచేశారు.
రేవంత్‌రెడ్డీ.. సాగర్ ఎడమ కాలువ కింద ఉన్న రైతులు ఏం పాపం చేశారు? వాళ్లు నీకు ఏం ద్రోహం చేశారు? నీకు ఓట్లు వేసి, నీ ఎమ్మెల్యేలను గెలిపించి, నిన్ను ముఖ్యమంత్రిని చేయడమే ఈ ప్రాంత రైతులు చేసిన తప్పా? మిర్యాలగూడ, పాలేరు, మధిర, నకిరేకల్, సూర్యాపేట, ఖమ్మం, నల్లగొండ జిల్లాల రైతులకు వెంటనే నీళ్లివ్వాలి.

### రైతు సమస్యలపై అసెంబ్లీలో పోరాడుతాం

రైతులు సమస్యలపై అసెంబ్లీలో పోరాడుతామని కేటీఆర్ స్పష్టంచేశారు. 'రుణమాఫీ కాదు.. బోనస్ రాదు.. రైతన్నలకు కనీసం యూరియా దొరుకని దుస్థితి వచ్చింది. వేలాదిగా తరలివచ్చిన రైతన్నలకు నా ప్రార్థన ఒక్కటే.. ఇక ఆదమర్చేది లేదు. మీకు అండగా కేసీఆర్ ఉన్నారు. బీఆర్ఎస్ దళం ఉన్నది. 7వ తేదీ నుంచి ప్రారంభమయ్యే అసెంబ్లీ సమావేశాల్లో ప్రభుత్వం గల్లా పడ్తాం. నీళ్ల కోసం నిలదీస్తాం. అప్పుడు స్పష్టత రాకపోతే.. గణేశ్ పండుగ వరకూ చూసి కార్యాచరణ ప్రకటిద్దాం, ఉద్యమానికే పోదాం.. ప్రభుత్వం మెడలు వంచేదాక మీరంతా కలిసిరావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాం' అని కేటీఆర్ కోరారు.

### రైతుబంధు ఎగ్గొట్టిన కాంగ్రెస్

ఎన్నికల ముందు ఢిల్లీ నుంచి వచ్చిన రాహుల్‌గాంధీ రైతు డిక్లరేషన్ పేరిట ఇచ్చిన 34 హామీలను ప్రజలకు కేటీఆర్ వివరించారు. కేసీఆర్ 10వేలు ఇస్తే.. కాంగ్రెస్ 15వేలు ఇస్తుందని, 3 పంటలకు ఇస్తామని, కౌలు రైతులకూ రైతుబంధు ఇస్తామని మోసగించారని మండిపడ్డారు. వరి, మక్కజొన్న, పత్తి, మిరప వంటి పంటలకు క్వింటాల్‌కు రూ.500 బోనస్ ఇస్తామని చెప్పి దగా చేశారని తెలిపారు. నాడు రైతు డిక్లరేషన్ సందర్భంగా రాహుల్‌గాంధీ, రేవంత్‌రెడ్డి ఇచ్చిన బూటకపు హామీలను స్క్రీన్‌పై చూపించారు. అనంతరం కేటీఆర్ మాట్లాడుతూ.. 'ఎవరికైనా రైతుబంధు 15వేలు వచ్చిందా?' అని ప్రశ్నించారు. 'రాలేదు.. రాలేదు' అంటూ జనాల్లోంచి భారీగా స్పందన వచ్చింది.
రక్తం రుచి మరిగిన కాంగ్రెస్ అనే పులి మళ్లీ వచ్చింది. మనం మన ప్రాంత రైతులకు నీళ్లు ఇవ్వాలని అడుగుతున్నం. నీళ్లు ఇవ్వుమన్నందుకు బీఆర్ఎస్ వాళ్లను కోసి, ఆ రక్తంతో పంట పొలాల్లో చల్లుతామని రేవంత్‌రెడ్డి అంటున్నడు. అలాంటి రక్తపిశాచి తెలంగాణకు ముఖ్యమంత్రిగా ఉండటం మన దౌర్భాగ్యం
ఈ సందర్భంగా కేటీఆర్ అడిగిన పలు ప్రశ్నలకు సభికులు ఇలా బదులిచ్చారు.
కౌలు రైతులకు రైతుబంధు ఇస్తామన్నడు? ఇచ్చిండా? 'ఇవ్వలేదు'
రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామన్నడు.. చేసిండా?'.. 'చేయలేదు'
ఇందిరమ్మ ఆత్మీయ భరోసా రైతు కూలీలకు రూ.12 ఇస్తామన్నడు ఇచ్చిండా?''ఇవ్వలేదు.. ఇవ్వలేదు'
పంటలకు బోనస్ వచ్చిందా?'.. 'రాలేదు.. రాలేదు'
మరి మిర్యాలగూడలోని మనోళ్లకు సోయి వచ్చిందా(నవ్వుతూ..)'.. 'వచ్చింది' అంటూ జనాల్లోంచి స్పందన వచ్చింది.
ఇవ్వాళ తెలంగాణలో 3సార్లు రైతుబంధు ఎగ్గొట్టిందెవరు?'.. జనాల్లోంచి 'రేవంత్‌రెడ్డి'
రైతుబీమాకు పాతరవేసిందెవరు?'.. 'రేవంత్‌రెడ్డి'
రూ.500ల బోనస్‌ను సమాధి చేసిందెవరు?'.. రేవంత్‌రెడ్డి'
రుణమాఫీ పేరిట ద్రోహం సిందెవరు?..' 'రేవంత్‌రెడ్డి' (జనాల్లోంచి భారీ స్పందన)

మిర్యాలగూడ రైతు ధర్నా సక్సెస్
స్వచ్ఛందంగా వచ్చిన వేలాది రైతులు
దారి పొడవునా కేటీఆర్‌కు రైతుల స్వాగతాలు

నల్లగొండ ప్రతినిధి, సెప్టెంబర్ 3 (నమస్తే తెలంగాణ)/మిర్యాలగూడ : మిర్యాలగూడలో బీఆర్ఎస్ తలపెట్టిన రైతు మహాధర్నాకు విశేష స్పందన వచ్చింది. అటు శ్రీశైలం.. ఇక్కడ నాగార్జునసాగర్‌లో నీళ్లు న్నా ఇవ్వకుండా సాకులు చెప్తున్న కాంగ్రెస్ సర్కార్‌పై రగిలిపోయిన రైతులు దండులా కదిలిరావడంతో ఎన్ఎస్పీ క్యాంపు గ్రౌండ్ పోటెత్తింది. మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి నేతృత్వంలో మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ సభకు ఊహించని విధంగా ఎడమకాల్వతోపాటు ఏఎంఆర్పీ, వరద కాలువ ఆయకట్టు రైతులు స్వచ్ఛందంగా తరలివచ్చారు.
అంతకుముందు పట్టణంలో దారి పొడవునా భారీ జనసందోహం, రైతులు బారులు తీరిన కేటీఆర్‌కు ఘన స్వాగతం పలికారు. వేదిపైకి కేటీఆర్ చేరుకోగానే ఈలలు, చప్పట్లతో సభా ప్రాంగణం హోరెత్తించారు. కాంగ్రెస్ సర్కార్‌తోపాటు స్థానిక మంత్రులు ఉత్తమ్, కోమటిరెడ్డిపై కేటీఆర్ పంచ్‌లు వేసి, వారి తీరును ఎండగట్టినప్పుడు రైతుల నుంచి హర్షధ్వానాలు వ్యక్తమయ్యాయి. ఇక రాహుల్‌గాంధీ రైతు డిక్లరేషన్‌ను, రేవంత్‌రెడ్డి చెప్పిన హామీల వీడియో క్లిప్పింగ్‌లను ప్రదర్శిస్తూ.. ప్రశ్నలు వేసినప్పుడు జనం చప్పట్లతో స్పందించారు. నీళ్ల కోసం సర్కార్‌కు హెచ్చరికలు చేసి.. పాదయాత్రకైనా సిద్ధమని కేటీఆర్ ప్రకటించడంతో రైతులు జైకొట్టారు.

### సీఎం, మంత్రులు.. ఆంధ్రా పాలకుల తొత్తులు: నల్లమోతు భాస్కర్‌రావు

రైతుల కంట కన్నీరు తెప్పిస్తే ఎలాంటి పాలకులైనా వారి ఆగ్రహావేశంలో భస్మం కాక తప్పదని మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు హెచ్చరించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, మంత్రులు ఆంధ్రా పాలకులకు తొత్తులుగా మారి, నీటి దోపిడీని అడ్డుకోలేని దద్దమ్మలా మిగిలిపోయారని ధ్వజమెత్తారు. వెయ్యి రోజుల కాంగ్రెస్ పాలనలో మిర్యాలగూడ అభివృద్ధి కోసం ఇప్పటివరకూ స్థానిక ఎమ్మెల్యే ఒక రూపాయి కూడా తీసుకురాలేదు.... తీసుకురాలేదు కూడా అని చురకలంటించారు. మళ్లీ కేసీఆర్, కేటీఆర్ వస్తేనే మిర్యాలగూడ అభివృద్ధి చెందుతుందన్నారు. ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి రైతాంగానికి నీరు అందించి ఆదుకునేలా కృషి చేయాలని కేటీఆర్‌ను కోరారు.

## కొండా దంపతుల డిమాండ్లు..? ఆ రెండు పార్టీలతో చర్చలు!


రెండు పార్టీల నేతలతో కొండా దంపతుల మంతనాలు

రెండు కీలక అసెంబ్లీ స్థానాలపై పట్టుబడుతున్నట్లు ప్రచారం

మంతనాలు శుక్రవారం రాత్రిలోపు కొలిక్కి వచ్చే అవకాశముందని చర్చ

కొండా సురేఖపై కాంగ్రెస్ నేతలు తీవ్రస్థాయిలో ఎదురుదాడి

నాయిని, సారయ్య, గుండు సుధారాణి విమర్శలు



సెప్టెంబర్ 3 ట్రై నెట్ న్యూస్/

వరంగల్ రాజకీయాలు వేడెక్కాయి. మాజీ మంత్రి కొండా సురేఖ దంపతుల చుట్టూ రాజకీయ చర్చలు ఊపందుకున్నాయి. పార్టీ మారే అవకాశాలపై జోరుగా ప్రచారం జరుగుతున్న వేళ.. రెండు ప్రధాన పార్టీల నేతలతో వారు జరుపుతున్న మంతనాలు ఇప్పుడు హాట్‌టాపిక్‌గా మారాయి. తమకు తగిన ప్రాధాన్యం ఇవ్వడంతో పాటు రెండు కీలక అసెంబ్లీ స్థానాలు కేటాయించే పార్టీ వైపు వెళ్లాలనే ఆలోచనలో కొండా దంపతులు ఉన్నట్లు రాజకీయ వర్గాల్లో చర్చ సాగుతోంది. ఇందులో భాగంగా ఓ ప్రధాన ప్రాంతీయ పార్టీతో పాటు మరో పార్టీకి చెందిన ముఖ్య నేతలతోనూ చర్చలు జరుపుతున్నట్లు సమాచారం. ఈ మంతనాలు శుక్రవారం రాత్రిలోపు ఓ కొలిక్కి వచ్చే అవకాశం ఉందనే ప్రచారం జరుగుతోంది. కొండా సురేఖపై కాంగ్రెస్ నేతలు ఎదురుదాడికి దిగారు. వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి, ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య, కుడా ఛైర్‌పర్సన్ గుండు సుధారాణి మీడియా ముందుకు వచ్చారు. కొండా దంపతుల తీరును తీవ్రంగా తప్పుబట్టారు. మీడియా, సోషల్ మీడియాలో హైలైట్ కావడానికే అర్థరహిత విమర్శలు చేస్తున్నారని ఆరోపించారు. సీఎం రేవంత్‌రెడ్డిపై లేనిపోని ఆరోపణలు చేస్తే సహించబోమని హెచ్చరించారు.

## కాంగ్రెస్‌లో అచ్చ, పచ్చ లేవు..

### రేవంత్‌పై విమర్శలు చేస్తే సహించం: గుండు సుధారాణి

సోషల్ మీడియాలో హైలైట్ కావాలనే

కొండా సుస్మిత అర్థంలేని ఆరోపణలు చేస్తున్నారన్న సుధారాణి

సురేఖపై కుట్రలు చేయాల్సిన అవసరం రేవంత్ కు లేదని వ్యాఖ్య

ఉమ్మడి వరంగల్ జిల్లాలో పార్టీని బలోపేతం చేయడమే తన లక్ష్యమన్న సుధారాణి



సెప్టెంబర్ 3 ట్రై నెట్ న్యూస్/

రాష్ట్రంలో అచ్చ కాంగ్రెస్, పచ్చ కాంగ్రెస్ అంటూ ఎలాంటి వర్గాలు లేవని... పార్టీలో ఉన్న వారంతా ఒకే జెండా, ఒకే సిద్ధాంతం ప్రాతిపదికగా పనిచేస్తున్నారని కాకతీయ అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ (కుడా) నూతన ఛైర్‌పర్సన్ గుండు సుధారాణి స్పష్టం చేశారు. బీసీ వర్గానికి చెందిన తనకు ఊహించని విధంగా 'కుడా' ఛైర్‌పర్సన్ స్థానాన్ని కట్టబెట్టి గౌరవించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, పార్టీ అధిష్ఠానానికి ఆమె ధన్యవాదాలు తెలిపారు. ఇదే సమయంలో బర్తరఫ్‌కు గురైన మాజీ మంత్రి కొండా సురేఖ, ఆమె కుమార్తె కొండా సుస్మితల వైఖరిపై సుధారాణి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కేవలం సోషల్ మీడియాలో పబ్లిసిటీ పొంది హైలైట్ అవ్వాలనే ఉద్దేశంతోనే కొండా సుస్మిత ఆధారాలు లేని, అర్థం లేని ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. అన్ని రాజకీయ పార్టీలు తిరిగి మళ్లీ కాంగ్రెస్ గూటికి వచ్చింది కొండా కుటుంబం కాదా? అని ప్రశ్నించారు. కొండా సురేఖపై కుట్రలు చేయాల్సిన అవసరం ముఖ్యమంత్రికి ఎంతమాత్రం లేదని, నిరంతరం ప్రతికూల ప్రచారంతో ప్రజల దృష్టిని ఆకర్షించేందుకు సురేఖ ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. ఇకపై ముఖ్యమంత్రిపై కానీ, కాంగ్రెస్ ప్రభుత్వంపై కానీ కొండా కుటుంబం లేనిపోని విమర్శలు చేస్తే చూస్తూ ఊరుకునేది లేదని, హెచ్చరించారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో పార్టీని మరింత బలోపేతం చేస్తామని, రాబోయే మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్ జెండాను ఎగురవేయడమే లక్ష్యంగా శ్రమిస్తామని ధీమా వ్యక్తం చేశారు.